మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 14-08-2025 | సంపుటి : 14 | సంచిక :69 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 14-08-2025 | Volume :14 | Issue:69 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు

# సంచలన లేఖ



సిద్దిపేట జిల్లా, ఆగస్టు13( తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఇవాళ (బుధవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు హరీష్‌రావు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు హరీష్‌రావు. మరోవైపు.. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు దీరిన రైతులను చూసి హరీష్‌రావు ఆగిపోయారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ

## తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలపై

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నియామకం జరగగా.. ఈ కేసులో తాజా తీర్పు వెలువరించింది దేశ అత్యున్నత న్యాయస్థానం. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో 2024 ఆగస్టు 14నే సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో, తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట దక్కింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా కూడా స్టేటస్ కో విధించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్ కోరగా.. గవర్నర్ నామినేట్ చేయడాన్ని తాము అడ్డుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.ఎమ్మెల్సీలను ఎప్పటికప్పుడు నియామకాల చేపట్టడమన్నది ప్రభుత్వ విధి అని, అప్పటి తన తీర్పులో పేర్కొంది సుప్రీం. గత ప్రభుత్వం నియమించిన తమను కాదని కొత్త ప్రభుత్వం ఎమ్మెల్సీలను నియామకం చేపట్టడంపై బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, కుర్ర



సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని నిలుపుదల చేయాలని పిటీషన్ లో కోరారు. కొత్త ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ప్రభుత్వం, గవర్నర్ ఎలాంటి చర్యలు తీసుకున్నా, సుప్రీంకోర్టు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.

## నా ప్రాణాలకు వారి నుంచి ముప్పు ఉండొచ్చు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: వీడీ సావర్కర్‌పై వ్యాఖ్యల కేసులో తనకు సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి ముప్పు ఉండవచ్చని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ బుధవారంనాడు పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత కల్పించాలని కోరారు. ఇందువల్ల విచారణ సజావుగా, పారదర్శకంగా జరిగేందుకు వీలుంటుందని కోర్టుకు విన్నవించారు. రాహుల్ గాంధీ 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ పరువునష్టం కేసు వేశారు. ఈ కేసులో రాహుల్ గాంధీకి ఇప్పటికే కోర్టు బెయిలు మంజూరు చేసింది. ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు విచారణ ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలో రాహుల్ తరఫున ఆయన లాయర్ మిలింద్ దత్తాత్రేయ పవార్ తాజాగా కోర్టుకు ఒక అప్లికేషన్ సమర్పించారు.నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో తనకు సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించినట్టు ఆ పిటిషన్‌లో న్యాయవాది పేర్కొన్నారు. గత చరిత్ర, ప్రస్తుత రాజకీయ వాతావరణం పరిగణనలోకి తీసుకుంటే రాహుల్ గాంధీకి సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతిచ్చే వ్యక్తుల నుంచి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టివేయలేమని అన్నారు. ఆ కారణంగా రాహుల్‌కు తగిన భద్రత కల్పించడం రాజ్యాంగపరమైన బాధ్యత అని ఆ అప్లికేషన్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ కేసు తదుపరి విచారణను కోర్టు సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది.

## అద్దంకి సంచలన వ్యాఖ్యలు.

హైదరాబాద్: ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పందించారు. కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల ఎమ్మెల్సీ రద్దు అయినట్లు వచ్చిన సగం సమాచారంతో బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వారిద్దరి విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం గమనిస్తుందని చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు పూర్తి వాదనలను వినడానికి సెప్టెంబర్ 17 తేదీని నిర్ణయించిందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. ఆ రోజు తమకున్న సానుకూల అంశాలు న్యాయస్థానానికి విన్నవిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17 జరిగే ఫైనల్ హియరింగ్‌లో తమ వైపే న్యాయం ఉందని ప్రూవ్ చేయగలమని ధీమా వ్యక్తం చేశారు. గత గవర్నర్



## దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు: బీజేపీ ఎంపీ

హైదరాబాద్, ఆగస్టు 13: దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదని బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పష్టం చేశారు. అందుకే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ తెలంగాణలో సైతం జరపాలని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఎంపీ రఘునందన్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. దొంగ ఓట్లు ఎవరు చేశారో విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఈ తప్పు ఎవరు చేసినా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అయితే కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ.. దొంగ ఓట్లు ఉన్నాయంటారని.. కానీ ఆయనే ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మరి వాటిని ఎలా ఏరిపారేయాలో రాహుల్ గాంధీనే చెప్పాలని వ్యంగ్యంగా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి రఘునందన్ రావు సూచించారు.ఇక ఓట్ల చోరీపై బాధ్యత ఉన్న నేతలు సైతం కనీస బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ ఎందుకు అవసరమనే అంశంపై ఒక చిన్న ఉదాహరణ చెబుతానన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరువులోని ఐలాపూర్‌లో ఒక చిన్న పొరపాటు జరిగిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల కంటే ముందు.. ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారని.. ఆ క్రమంలో ఐలాపూర్‌లో 700లకు పైగా దొంగ ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. దీనిపై అప్పుడే జిల్లా ఎలక్ట్రారల్ ఆఫీసర్‌కు ఫిర్యాదు సైతం చేశామన్నారు.అనంతరం ఆ గ్రామ మాజీ సర్పంచ్‌తో జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేయించామన్నారు. కానీ ఎటువంటి యాక్షన్ మాత్రం తీసుకోలేదని పెదవి విరిచారు. ఆ తర్వాత ఎమ్మార్వోకి సైతం ఫిర్యాదు చేశామని వివరించారు. ఆయన కూడా చర్యలు తీసుకోకపోవడంతో.. అప్పటి ఎన్నికల సంఘం సీఈవో



వికాస్ రాజ్‌కు ఫిర్యాదు చేశామని వివరించారు. శ్మశానానికి, స్కూల్‌కి సైతం డోర్ నెంబర్ కేటాయించారన్నారు. ఇప్పుడు పోలింగ్ స్టేషన్ల నెంబర్ల మార్చి.. రెండు ఉన్న పోలింగ్ స్టేషన్లను నాలుగుకు పెంచారని చెప్పారు. అధికారులు ఎవరైనా ఒక్క సారి ఐలాపూర్‌కి రండి.. అక్కడి పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని తెలిపారు.

ఓటర్ల జాబితాను ఒక సారి పరిశీలించి.. రివిజన్ చేయాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని.. ఇక్కడ ఓటరు లిస్ట్‌ను ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తుందని వివరించారు.

ఒక్క చిన్న గ్రామంలోనే ఇంత జరిగితే దేశంలో ఇంకెన్ని దొంగ ఓట్లు ఉంటాయంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. 2024 పార్లమెంట్

## కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది : శ్రీధర్ బాబు

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వంపై ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరోసారి విమర్శలతో విరుచుకుపడ్డారు. తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. ఇవాళ(బుధవారం) ఆయన మీడియాతో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించారని మండిపడ్డారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడం జరిగింది. రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ.. అన్ని అనుమతులను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం



## ఎమ్మెల్సీల రద్దుపై కేటీఆర్ రియాక్షన్..

# సుప్రీంకు ధన్యవాదాలు

హైదరాబాద్: ఎమ్మెల్సీలు కోదండరాం, అలీఖాన్‌ల నియామకం రద్దు చేస్తూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.



## మాదకద్రవ్యాలను నిర్మూలించుటలో విద్యార్థులు క్రియాశీలక పాత్ర వహించాలి.:

### జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ.



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవాన్ని కళాశాల నందు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరి జితేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, సందర్భంగా,కళాశాలలో సమావేశం నిర్వహించి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో, విద్యార్థులచే మాదకద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేపించారు. ఈ సమావేశంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల విషయములో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి. తమ చుట్టూ ప్రక్కల వారు ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిసినచో పోలీసులకు సమాచారం ఇచ్చి వారి భవిష్యత్తును కాపాడిన వారు అవుతారని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగ అరుణాకర్,మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో, అధ్యాపకులు పి.రాధిక చైతన్య, హరిత కుమారి, రెహమున్నీసా, సాలెహభాను, నరేష్,సైదులు, అనురాధ, వెంకటేశ్వర్లు, రవీందర్,శ్రీకాంత్ ఉదయ్ కుమార్, రాపోలు శ్రీనివాస్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## తిక్క సందీప్ చిత్రపటం వద్ద వందనం చేసిన బిజెపి నాయకులు



**ఘట్కేసర్ ఆగస్టు 13 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో హర్ ఘర్ తిరంగా యాత్ర అభియాన్ లో భాగంగా దేశ రక్షణ కోసం చత్తీస్ గడ్ నక్సలైట్లు పేల్చిన మందు పాత్ర కుబలై వీరమరణం చెందిన ఘట్కేసర్ వాత్సవ్యుడు కి శే తిక్క సందీప్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత గొప్ప మహనీయుడిని కన్నా ఆ తల్లికి సన్మానం చేసిన ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు రామతీర్థ, పాడిగం వీరేశం, కోశాధికారి నరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మంగు రాధికా, మరియు సినియర్ నాయకులు మంగు శ్రీనివాస రావు యువ మోర్చ ప్రధాన కార్యదర్శి సురేందర్ యాదవ్, కట్ట మధుసూదన్ రెడ్డి మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అవర్లీ బేస్ట్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 13)** తెలంగాణ మోడల్ స్కూల్‌లలో పనిచేస్తున్న అవర్లీ బేస్డ్ టీచర్లల(హెచ్‌బీటీ) సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం హెచ్‌బీటీఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డబోయిన నాగరాజు హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ నవీన్ నికొలస్‌లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం చెల్లిస్తున్న పీరియడ్‌కు రూ.182లకు బదులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీకి అందిస్తున్న రూ.390లను హెచ్‌బీటీలకు కూడా వర్తింప జేయాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అవర్లీ బేస్డ్ ఉపాధ్యాయులకు ఎంటీఎస్ ఉపాధ్యాయులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలపారు. అలాగే ఈ విషయంపై సీఎంవో అజిత్‌రెడ్డిని, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్‌ను, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలను కలసి వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు. ఆయనతో పాటు పీఎంటీఏ రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీశ్, ఆ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



## ప్రతి ఒక్క పేదవాడి కళ రేషన్ కార్డు, ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం - ఎర్ర మాధవి రాజు



**పోచారం ఆగస్ట్ 13 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది. పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఒక్క నిరుపేదలకు రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, అందులో భాగంగా నారపల్లి లో నూతన రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగిందని, రేషన్ కార్డ్ పొందిన ప్రజలు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండలాధికారులు, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నవాజ్, నవాబ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు, శాబూ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్ ఆగస్టు 13 నమస్తే హైదరాబాద్** జఫర్ గడ్ మండలం కునూరు గ్రామంలో నిర్వహిస్తున్న పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, గ్రామస్తులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమ్మవారి కృపా కటాక్షాలు గ్రామస్తులందరిపై ఉండాలని వేడుకున్నారు. గ్రామంలో పోచమ్మ అమ్మవారిని ప్రతిష్టించుకున్న సందర్భంగా గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ నిర్మాణానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతీ అభినదనలు తెలిపారు. త్వరలోనే ఈజీఎస్ నిధుల నుండి పోచమ్మ గుడికి రోడ్డు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన విద్యుత్ అధికారుల నెంబర్లు

**ఘట్కేసర్ ఆగస్టు 13 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, వర్షాకాలం దృశ్య విద్యుత్ వినియోగదారులకు ఏడిఈ విజయ్ కుమార్ నారపల్లి మరియు ఘట్కేసర్ విద్యుత్ అధికారుల అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన నెంబర్లు. ఘట్కేసర్ ఏ డి ఈ విజయ్ కుమార్ 8712471624, ఘట్కేసర్ ఆఫీస్ 8712471682, ఘట్కేసర్ సబ్ స్టేషన్ 8712471653, ఘట్కేసర్ ఏఈ యశ్వంత్ 8712471631, నారపల్లి ఆఫీస్ 08712471675, నారపల్లి సబ్ స్టేషన్ 8712471658, పోచారం సబ్ స్టేషన్ 8712471657, సింగపూర్ సబ్స్టేషన్ 8712471656, అన్నోజిగూడ లైన్మెన్ నెంబర్ 8712471647, నారపల్లి లైన్మెన్ నెంబర్ 8712471648, లైన్ ఇన్స్పెక్టర్ నెంబర్ 8712471646, అసిస్టెంట్ ఇంజనీర్ నారపల్లి 8712471630, ఏఈ నారపల్లి ప్రదీప్ 8712471630. పై ఉన్న నెంబర్లకు సంప్రదించగలరు.

## పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి






**స్టేషన్ గన్ పూర్ ఆగస్టు 13 నమస్తే హైదరాబాద్** రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలో నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవాలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతురాజుల నృత్యాల నడుమ గ్రామస్తులందరితో కలిసి బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయం వరకు వెళ్లారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర మీటింగ్ నిర్వహించిన ఎమ్మార్వో రజిని

**ఘట్కేసర్ ఆగస్టు 13 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ ఘట్కేసర్ మండల. వాతావరణ వర్షం రాబోయే రోజులలో సూచించడం మేరకు అత్యవసర సమావేశం నిర్వహించిన ఎమ్మార్వో రజిని. మండలంలోని పోలీస్ డిపార్ట్మెంట్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, సమావేశంలో అత్యవసర పరిస్థితులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఎస్హెచ్ఓ బాలస్వామి, పోచారం ఎస్సై నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ పరమేష్, ఘాట్ కేసర్ సబ్ ఇంజనీర్ ప్రసన్న ఆంజనేయులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజేష్,డిటి రాజేందర్, ఏ ఎస్ ఓ ఉమా, ఆర్ ఐ సాయిరాం, ఆర్ ఐ కావ్య, పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్) :**తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములవుతామని తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ శ్రీ మున్వర్ అలీ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. నేను డ్రగ్స్ రహిత జీవన శైలి ని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని మరియు డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తా%శీ% అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ లు, ఆర్‌పి లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షపు నీటి ప్రభావిత ప్రాంతాల్లో సన్న బియ్యం పంపిణీ చేసిన తహసిల్దారు




**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**తిరుమలగిరి మండల కేంద్రంలోసూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో వర్షపు నీటి ప్రభావిత ప్రాంతాల్లోని కుటుంబాలకు 20 కేజీల చొప్పున సన్న బియ్యం శ్రీయుత తహసీల్దార్ తిరుమలగిరి బి.హరి ప్రసాద్ పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో నాయబ్ తహశిల్దార్ జాన్ మహమ్మద్, ఆర్ ఐ జార్జ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సుగుణమ్మ

## -సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**ఉప్పల్, ఆగస్టు 13 ( నమస్తే హైదరాబాద్):** అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరిన చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీ లో అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా నివాసం ఉంటున్న సుగుణమ్మకు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ కై అయినా ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సుగుణమ్మ ఇంటికి వెళ్లి వారి యోగ క్షేమాలు తెలుసుకొని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం సుగుణమ్మకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ ఆ భయం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి-ఎస్సై ఎం.ఐలయ్య



**నాగారం, నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 13)** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై ఎం ఐలయ్య అన్నారు.నషా ముక్త భారత్ అభియాన్లో భాగంగా బుధవారం నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మండల ఎస్సై ఎం.ఐలయ్య హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ కి అలవాటు పడటం వలన మానసిక శారీరక అనారోగ్యానికి గురవుతారని,ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు పడితే మాన్పించడం చాలా కష్టమని, డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. మీ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ కి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ముఖ్యంగా యువత విద్యార్థులు డ్రగ్స్ కు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటి నుండే ఒక లక్ష్యం ఏర్పరచుకొని లక్ష సాధన కోసం ముందుకు సాగాలని అన్నారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని అన్నారు.చదువు ఒక వ్యక్తిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి

## సీపీఎం నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి

**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగస్టు 13)** మార్క్సిస్టు మేధావి బహుముఖ ప్రజ్ఞశాలి సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని సిపిఎం నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి అన్నారు. బుధవారం సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లౌకిక విలువల కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశ ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప నాయకుడు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థి ఉద్యమాల నుండి దేశ రాజకీయాల్లో మహోన్నతమైన నాయకుడిగా ఎదిగారని అన్నారు దేశంలో మతోన్మాద రాజకీయాలు ఎండగట్టడంలో పార్లమెంటరీ పార్లమెంటేతర పోరాటాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. అలాంటి మహానుభావుని ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరయ్య, నాగలక్ష్మి, వెంకటమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంగం మేలుకొలుపు



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం మేలుకొలుపు అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రాలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి తెలంగాణలో కూడా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాట్లాడుతూ. ఈ ప్రభుత్వంలో బీసీలకు 42 రిజర్వేషన్ ప్రకారం సుమారు తెలంగాణ స్టేట్ లో 25 లక్షల నుండి 30 లక్షల జనాభా ఉన్న వడ్డెరలు ఒక ఎమ్మెల్యే గాని ఒక మినిస్టర్ గాని లేపడం చాలా బాధాకరం రానున్న రోజులలోమా వడ్డేలను గుర్తించి మమ్మల్ని ఆదుకోవాలని విన్నవిస్తూ
ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కార్యదర్శి పల్లపు సతీష్. రాజు. శివరాత్రి గోపి,గొలుసుల మహేష్ ,పల్లపు సైదులు, రామచంద్రు,సురేష్, రాజేందర్ ,కొడదల రాజు,కొడదల మహేష్, వీరబాబు ,భాను ,పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి–ఎమ్మెల్యే మందుల సామెల్




**సూర్యాపేట జిల్లా. (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)**తిరుమలగిరి మండల కేంద్రంలో నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అన్న బిఆర్ ఎస్ నాయకులకు ప్రకృతి సరైన సమాధానం ఇచ్చిందని అన్నారు. ఈరోజు కుంటలు, చెరువులు, వాగులు, మత్తడ్లు అలుగులు పోస్తూ ఉండటంతో రైతులు ఆనందంగా సంబరాలు చేసుకుంటున్నారు. గత పాలకులను బ్రహ్మ దేవుడు కూడా కాపాడలేరు అని అన్నారు. కాళేశ్వరం, ఈ కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ లాంటి కేసులతో విచ్చిన్నం అవుతుందని అన్నారు. మండలంలో త్వరలో జూనియర్ కాలేజీ భవనం ను పూర్తి చేసి ప్రారంభిస్తామని, కోటి 40లక్షలతో ఇంటిగ్రెటెడ్ మార్కెట్ భవనాన్ని నిర్మిస్తున్నామని, నూతన మార్కెట్ ను నిర్మిస్తామని అన్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్ట గా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పూర్తి కావస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రము అభివృద్ధిలో దూసుకు పోతున్నదని అన్నారు. రానున్న భారీ వర్షాల కారణంగా నియోజకవర్గంలోని ప్రజలు అప్రమత్తం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, పిఎసిఎస్సి చైర్మన్ పాలేపు చెంద్ర శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు వీరేష్, యువజన జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్, సుంకరి జనార్ధన్, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, వెంకన్న, వంగాల దానయ్య, నరసింహారెడ్డి, రాము గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాని సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి



**నమస్తే హైదరాబాద్:** గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివర్యులు వి.శ్రీనివాస్ గౌడ్ హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని మరియు మూడు కోట్ల రూపాయలు సాంక్షన్ చేయించారని
ఈనెల 18వ తారీఖున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వెంటనే గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు మరియు పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు గౌడ ప్రజా ప్రతినిధులు అందరూ వెంటనే రేపు 18 వ తారీకు ట్యాంక్ బండి బండ్ పై విగ్రహ ఏర్పాటు పూజ చేయకపోతే పెద్ద ఎత్తున 33 జిల్లాల్లో గౌడ్ మహిళా సంఘాలు యువజన సంఘాలు మరియు ఎంప్లాయిస్ ఫెడరేషన్ అదేవిధంగా కలుగీత వృత్తిదారులు కల్లుగీత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు దిగ్బంధాలు చేస్తామని ఒకవేళ ప్రభుత్వం పట్టించుకోకపోతే 18 వ తారీఖున ట్యాంక్ బండి పై ఆమరణ నిరాహార దీక్ష అన్ని గౌడ సంఘాలను కలుపుకొని చేపడుతామని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్ హెచ్చరించారు. ఇప్పటికీ నమ్మకం ఉంది. మా గౌడబిడ్డ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు ముఖ్యమంత్రి గారి ని ఒప్పించి జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గా నామకరణం,మరియు ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటు కు మరియు, కోకాపేటలో గౌడ భవనం ప్రారంభానికి నిధులు మంజూరు చేసి, నిర్మాణం చెపట్టాలి. గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి భావిస్తూ.. వెంటనే 18 వ తారీకు ముఖ్యమంత్రి గారి తోటి పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియనిధులు విడుదల చేయాలి. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ. హైదరాబాద్ మరియు మహిళా, ఉద్యోగ,విద్యార్థి, యువజన సంఘాలు, తెలంగాణ గౌడ రచయితలు, మరియు కళాకారుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాపన్న ఆశయాలను కొనసాగిస్తాం

## గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా డబ్బులు విడుదల చేయాలి

## గౌని సాంబయ్య గౌడ్ కేజీ కేఏస్ జిల్లా అధ్యక్షులు






**హనుమకొండ, ఆగస్టు 13 నమస్తే హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని, రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురై గాయపడి మరణించిన 710 మందికి ఎక్స్ గ్రేషియా మంజూరైన 12 కోట్ల 60 లక్షల రూపాయలను సంవత్సరం గడిచినా డబ్బులు అందించ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ అన్నారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని దేవునూరు గ్రామంలో గ్రామ సొసైటీ అధ్యక్షులు ఆ రెల్లి చిన్న రమేష్ అధ్యక్షతన జరిగిన " అమరుల యాది"లో కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ పాల్గొని పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.
తదనంతరం కల్లు గీత కార్మిక సంఘం పతాకాని ఎగురవేసి ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎక్సిగ్రేషియా డబ్బులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికుల సంక్షేమానికి తన మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా ఇప్పటివరకు వాటిని అమలు చేయకపోవడం గీత కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. గీత కార్మికులను ఎలక్షన్ల సందర్భంగా ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారి సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలనీ ఆయన ప్రభుత్వంను కోరారు. 560 జివోనుఅనుసరించి ప్రతి గ్రామంలో తాటి,ఈత చెట్ల పెంపకానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు మోడెం రాజేందర్ గౌడ్, జిల్లా ముఖ్య సలహా దారుడు కోతి సాంబరాజు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసగొని రవి, నూతన మండల అధ్యక్షుడు చింత మధు, మండల మాజీ ఉపాధ్యక్షులు చిర్ర పైడాద్రి, ముప్పారం సొసైటీ అధ్యక్షుడు ముంజ వెంకటరాజ్యం, సోమదేవరపల్లి సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్, దేవునూరు గ్రామ సొసైటీ అధ్యక్షులు ఆరెల్లి చిన్న రమేష్, ప్రధాన కార్యదర్శి బైరి సురేష్, ఆ రెల్లి పెద్ద రమేష్, తాళ్లపల్లి యాదగిరి, తాళ్లపల్లి ఎల్లగౌడ్ చింత బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులు చింత కుమారస్వామి, ఆ రెల్లి మహేందర్, ఆరెల్లి రమేష్, తాళ్లపల్లి మహేందర్, ఆరేల్లి చంద్రయ్య, బైరి మల్లయ్య, కాసగోని వెంకటయ్య, పెరుమాండ్ల కుమారస్వామి, కాసగోని మొగిలి, కాసగోని యాదగిరి, బైరి సమ్మయ్య, బైరి సందీప్, బైరి సదయ్య, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్లను పట్టించుకోని అధికారులు

**నమస్తే హైదరాబాద్:**సత్తనపల్లి అమరావతి పెదకూరపాడు వెళ్లే రోడ్డు మార్గంలో అనేక చోట్ల గుంతలు ఏర్పడి బస్సు డ్రైవర్లకు, ప్రయాణికులకు, ప్రజలకు ఆవేదనకు టార్చర్కు గురి చేస్తున్నాయి అమరావతి నుండి సత్తెనపల్లి వరకు జాగ్రత్తగా అధికారులు చూసుకుంటా వెళ్తే గుంతలు కనపడతాయి పెదకూరపాడు గ్రామంలో పాటిబండ్ల వెళ్లే రహదారి వద్ద మసీదు దగ్గరలో పెద్ద కుంట ఒకటి ఏర్పడి అది కొంత రోడ్డు అర్థంకాని పరిస్థితిని తలపిస్తుంది అందులో వర్షం కావడంతో గుంత నిండా నీరు ఉండి ప్రయాణికులకు అర్థం కాని పరిస్థితి తోడైంది అధికారులు ప్రజల అవసరాలను తీర్చవలసిందిగా ప్రజలు కోరుతున్నారు



## 72 గంటలు అప్రమత్తంగా ఉండండి: అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 13 ( నమస్తే హైదరాబాద్)** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, విద్యుత్, రెవెన్యూ, ఇతర అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విధంగానే వివిధ విభాగాల అధికారులతో బుధవారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి వార్డు కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.
విభాగాల వారీగా అధికారులు, సిబ్బంది వర్షాల నేపథ్యంలో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ. హరిలాల్ నాయక్, శానిటేషన్ డి.ఈ. చందన , వాటర్ వర్క్స్ మేనేజర్, సత్యనారాయణ , ఏ.ఈ. రాజ్ కుమార్ , హైడ్రా మార్షల్ వీరేందర్ , ఎంటమాలజీ సూపర్వైజర్ మహేందర్ , అజయ్ , ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు, బాకారం లక్ష్మణ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బజారు జగన్నాథ గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుంకు, శేఖర్ రెడ్డి, కుసంగుల సతీష్ ముదిరాజ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన బీఆర్ఎస్ నేతలు



**ఉప్పల్, ఆగస్టు 13 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు చిలుకానగర్ డివిజన్ కి చెందిన చొల్లెటి విఘ్నేష్ అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా 43,500/- రూపాయలు మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును లబ్ధిదారుడు విగ్నేష్ కు బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ మాస, మాజీ అధ్యక్షులు చెర్యాల శ్రీనివాస్, యూత్ లీడర్ శ్యామ్ లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునేవారు డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ఉప్పల్ సీఐ భాస్కర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ. జలీల్ పాషా





**ఉప్పల్, ఆగస్టు 13 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా ( ఎస్ హెచ్ ఓ ) గా పదవి బాధ్యతలు స్వీకరించిన కే. భాస్కర్ ను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం ఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో నాయకులు కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నరసింహ రఫీ బాయ్ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్ల సూచనలు సలహాలను తీసుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. అందరి సహాయ సహకారాలు అవసరమని ఈ సందర్భంగా సూచించారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు.

## హబ్సిగూడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం




**ఉప్పల్, ఆగస్టు 13 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ విద్యుత్ శాఖ సెక్షన్ పరిధిలో శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 14వ తేదీ గురువారం 11 కెవి హబ్సిగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ.ఈ వి. గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆ సమయంలో కాకతీయ నగర్ స్ట్రీట్ నెంబర్- 3 హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 3, 4, 5, 6, 7, హబ్సిగూడ మెయిన్ రోడ్ నుండి ఎంజీఆర్ఐ సబ్ స్టేషన్ వరకు నవకర్ గోల్డ్ వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉప్పల్ సీఐ భాస్కర్ కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు





**ఉప్పల్, ఆగస్టు 13 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా ( ఎస్ హెచ్ ఓ ) గా పదవి బాధ్యతలు స్వీకరించిన కే భాస్కర్ ను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐ భాస్కర్ ను సన్మానించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గద్దం రవికుమార్, బిపిన్ దేవేంద్ర చౌదరి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

## రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు - ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### ౧-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచన



**ఉప్పల్, ఆగస్టు 13 ( నమస్తే హైదరాబాద్):** రానున్న 3 రోజులు తెలంగాణలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని, ఉప్పల్ ప్రజలు సైతం తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులు %డ% తల్లిదండ్రులకు సూచనలు పాటించాలన్నారు. స్కూల్‌కు వెళ్లేటప్పుడు వర్షపు కోట్లు లేదా గొడుగులు ఉపయోగించాలని, రోడ్లపై నీరు చేరిన చోట్ల నడవడం లేదా ఆడుకోవడం నివారించాలని సూచించారు. ఉద్యోగస్తులు ఆఫీసులకు వెళ్ళేప్పుడు రోడ్ల పరిస్థితి తెలుసుకోవాలని, నీటితో నిండిన రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు వేగం తగ్గించి నడపాలని విజ్ఞప్తి చేశారు. అధికార యంత్రాంగం అత్యవసర సహాయక బృందాలు సిద్ధంగా ఉంచాలని, వర్షాలు, వరదలతో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేయాలి -

### మాజీ మంత్రి శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకల్లు జగదీశ్ రెడ్డి మాట్లాడారు
నాగార్జునసాగర్ నుంచి వందల టీఎంసీ ల నీరు సముద్రంలో కలుస్తున్న జిల్లాలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి
ఏ ఎం ఆర్ పి కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు
జిల్లా మంత్రులకు ఉత్తమ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గార్లకు చిత్తశుద్ధి లేదు
ఆంధ్రకి నీళ్లు వదిలేంత ఆత్రుత జిల్లాలో రైతులకు నీళ్లు ఇవ్వాలనే తపన లేదు
మా పాలనలో వరుసగా 8 ఏళ్లు చెరువులు నిండుగా ఉంచి ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చాం
%ూవీ=ా% లిఫ్ట్ కింద %ఐ25, ఐ26, ఐ29, ఐ31, ఐ39, ఐ%40 డిస్ట్రిబ్యూటరీల కింద 70 వేల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత %దీ=ా%దే
కోమటిరెడ్డి మంత్రి అయిన తర్వాత మళ్లీ పొలాలు ఎండిపోతున్నాయి
హెలికాప్టర్ల ఆర్భాటాలు కమిషన్ దందాలు తప్ప రైతుల పట్ల ప్రేమ లేదు ఆరోపణ
గోదావరి నీటిని ఆంధ్రకు కట్టబెట్టే యత్నాలు జరుగుతున్నాయి
రైతులు ధర్నా చేస్తే కేసులు పెట్టడం దుర్మార్గం
కనీసం ఉదయ సముద్రం నింపని ప్రభుత్వం ఆత్మ విమర్శ
కోమటిరెడ్డి ,ఉత్తమ్ ఇద్దరూ అసమర్థులే



కృష్ణ జలకళ ఉన్నా జిల్లాలో చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి
వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
నల్గొండ %=దీ% గెస్ట్ హౌస్ను మంత్రి క్యాంపు ఆఫీస్‌గా మార్చడం దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు.నల్గొండ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసింది %దీ=ా% ప్రభుత్వమే కొనియాడారు. నల్గొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాసన మండలి సభ్యులు కోటిరెడ్డి మాజీ కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ పిచ్చయ్య, మాలే శరణ్య రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు నాగార్జున, అంబటి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

## పెండ్లి కుమార్తెనుఆశీర్వదించిన ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని లింగపాలెం గ్రామంలో నవులూరి పాపయ్య, లక్ష్మీరాజ్యం ల కుమార్తె రూప్నీ రాణి వివాహం సందర్భంగా ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి హాజరై పెండ్లి కుమార్తె రూప్నీరాణిని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండాని ఎగురవేద్దాం భారతదేశ ఐక్యత చాటుదాం






**నమస్తే హైదరాబాద్ :** ప్రతి ఇంటిపై జాతీయ జెండాని ఎగురవేద్దాం భారతదేశ ఐక్యత చాటుదాం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సహకారంతో హర్ ఘర్ తిరంగా అభియాన్ (ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం) ప్రచార కార్యక్రమం 3రోజుల నుండి ముదినేపల్లిలోని పైయ్యేరు ఆటోనగర్,ముదినేపల్లిలోనూ, ముస్లిం సోదరుల మసీదు ప్రాంతంలో కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా బి.జే.పి.పార్టీ కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు, మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి అధ్యక్షతన ఇంటింటికి వెళ్ళి జాతీయ జెండాలు పంచి పెట్టడం జరిగింది.

ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయాలని,భారతదేశ ఐక్యత చాటాలని,ప్రజలందరూ జాతీయ జండా మీ మీ ఇళ్లపై ఎగుర వేయ్యాలని, కామినేని ఆధ్వర్యం లో మండలానికి జండాలు పంపించారని,అందరికి జండాలు ప్రతి ఇంటికి వెళ్లి అందిస్తున్నామని కోటప్రోలు కృష్ణ మీడియా ద్వారా తెలియపర్చారు

ఈ కార్యక్రమంలో కొల్లిపర నాగరాజు,బండారు పాండురంగారావు, వత్తుమిల్లి ప్రసాద్, కొల్లిపర సాయి ఫణీంద్ర, అడుసుమిల్లి సాయి,బి.జే.పి.కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారవీడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి. సాంబశివయ్య...!

**నమస్తే హైదరాబాద్ :** పెద్దారవీడు ఎస్సై గా సాంబశివయ్య బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు సిసిఎస్ నుండి వచ్చిన ఆయన గతంలో త్రిపురాంతకం, కొమరోలు మండలలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాంబశివరావును పోలీస్ సిబ్బంది అభినందించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి అనిల్ కుమార్ వి ఆర్ కి బదిలీ అయిన విషయం తెలిసింది....




# మార్కాపురం డిఎస్పి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన పోలీసులు...






**నమస్తే హైదరాబాద్ :** కేవలం 48 గంటల్లో ముద్దాయి పై దాడి చేసిన ప్రత్యర్థి నీ పట్టుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు...

ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన ముద్దాయి బాపిరెడ్డి కోర్టు లో వాయిదాకు హాజరై ఊరికి వెళ్తున్న క్రమంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో కారం చల్లి దాడి చేసిన ప్రత్యర్థి ఫ్యాక్షన్ నేపథ్యంలో ఇరు కుటుంబాల మధ్య పాత గొడవలు ఉన్నట్టు పోలీసులకు తెలిపిన ముద్దాయి..

ఎస్పీ దామోదర్ ఆదేశాలతో డిఎస్పి నాగరాజు పర్యవేక్షణలో సీఐ సుబ్బారావు మరియు పట్టణ ఎస్సైలు త్వరితగతిన దర్యాప్తు చేసి, పై కేసులోని ముద్దాయి వెంగళ రెడ్డి ని అదుపులోనికి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు మీడియా సమావేశంలో తెలిపిన పోలీసులు.....

# తాడికొండ నియోజకవర్గ పత్తి పొలాలు అంతా జలమయం



**నమస్తే హైదరాబాద్ :** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రాష్ట్రమే కాక తాడికొండ నియోజకవర్గం జలదిగ్బంధంలో ఇరుక్కుంది ఎటు చూసినా వాగులు వంకలు పొరలి పంట పొలాలు అన్ని నీటిమయం అయ్యాయి ఇప్పుడిప్పుడే పెరుగుతున్న పత్తి మొక్కలు పూర్తిగా నీటిలో నిండిపోయాయి రైతులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో అయోమయంగా ఉన్నారు ఎకరానికి 20000 నుండి 25000 ప్రభుత్వం సహాయం చేస్తేనే తప్ప కోలుకోలేని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరోపక్క మిరప నారు దిబ్బలు బాగు చేసి నారు పోశారు నాటిన విత్తనాలతో సహా దిబ్బలన్నీ నీటి ప్రవాహానికి కొట్టుకపోయాయి రైతులు దిగాలుగా మారిపోయారు ప్రభుత్వం స్పందించి సహాయం చేయాలని రైతులు కోరుతున్నారు



**నమస్తే హైదరాబాద్ :**రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టము జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ దిశగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా బుధవారం తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. చిన్నారులు, మహిళలు, గర్భిణులు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు.

స్థానికంగా ఉన్న కాలువలు, వాగులు, వంకలు, ఇతర నీటి వనరులు ఉధృతంగా ప్రవహిస్తున్న చోట అటువైపుగా వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వీఆర్ఏ, వీఆర్వోలను ఆయా ప్రాంతాలలో కాపలాగా ఉంచాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల ఉన్నతాధికారులకు కూడా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైనా, సహాయం అవసరమైనా ప్రజలు వెంటనే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేలా కలెక్టరేట్లో 1077

టోల్ ఫ్రీ నంబరుతో ఈనెల 16వ తేదీ వరకు 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక కంట్రోల్ రూమును కూడా ఏర్పాటు చేశారు. రెవిన్యూ, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, వైద్య, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూములో షిఫ్టులు వారీగా పని చేసేలా విధులను కేటాయించారు. ఇదేవిధంగా మండల, డివిజన్ల స్థాయిలోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు....

# మంత్రి సత్య ప్రసాద్ ను సన్మానించిన గొర్రె ముచ్చు చిన్నారావు :



**నమస్తే హైదరాబాద్ :** భారత హిందూస్తాన్ జనతా పార్టీ వ్యవస్థాపకులు, ఫౌండర్, అధ్యక్షులు గొర్రె ముచ్చు చిన్నారావు రాష్ట్ర రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు 2023లో బేషరతుగా హిందుస్థాన్ జనతా పార్టీని మంత్రి సత్య ప్రసాద్ ద్వారా మరియు బాపట్ల ఎమ్మెల్యేవేగశన నరేంద్ర వర్మ ద్వారా కూటమి ప్రభుత్వానికి చేరువ చేసి సంపూర్ణ మద్దతునిచ్చారు మమ్మల్ని ప్రత్యేక పార్టీగా గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, మహా నాయకులు పవన్ కళ్యాణ్ గారికి, యువ నేత గౌరవ విద్య శాఖ మంత్రి లోకేష్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు

# రాష్ట్రస్థాయి క్రీడా పరీక్షలలో విజయం సాధించిన హుజూర్ నగర్ విద్యార్థులు

**నమస్తే హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా పాఠశాల ప్రవేశ పరీక్షలో భాగంగా హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ఎంపిక విధానంలో భాగంగా నిర్వహించిన అర్హత పరీక్షలలో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 320 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పోటీ పడగా సూర్యాపేట జిల్లా నుంచి మొదటి దశలోనే అర్హత పొందడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలలో విజయం సాధించిన కోలపూడి శ్రీమాన్,పంగ శ్యామ్ కుమార్, కోలపూడి తమన్ లు పలువురు విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. వీరిని పలువురు పట్టణ ప్రజలు అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో హుజూర్ నగర్ పట్టణాన్ని మొదటి స్థాయిలో నిలిపి వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని




శుభాకాంక్షలు తెలియజే శారు

# కిమ్స్ శిఖరా హాస్పటల్ ఆధ్వర్యంలో అవయవ దానంపై అవగాహన





**నమస్తే హైదరాబాద్ :** ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ గుంటూరు వారి ఆధ్వర్యంలో అవయవదానం పై బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ గుంటూరు వారు ప్రపంచ అవయవ దాన దినోత్సవం 2025ను 'ఆన్సరింగ్ ది కాల్' అనే థీమ్‌తో నిర్వహించారు, కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్య బృందం అవయవ దానం యొక్క ప్రాముఖ్యత మరియు సమాజంపై దాని ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు, అవయవ దానం ప్రాణదానంతో సమానమని, అవయ దానం చేయడం అనేది మరణించినా తిరిగి జీవించడం అని, అవయవ దానం ద్వారా మరొకరికి జీవితాన్ని ఇవ్వడం, మనకు పునఃజన్మ అని, ఒక వ్యక్తి అవయవ దానం వల్ల సుమారు ఎనిమిది మంది ప్రాణాలను కాపాడ గలడు అని అవయవాలను కేవలం దానం ద్వారా మాత్రమే సమకూర్చు కో గలమే కానీ ఎన్ని కోట్లు ఖర్చు చేసినా అవయవాలను సృష్టించ లేమని, అవయవ దానానికి మించిన గొప్ప దానం మరొకటి లేదని, అవయవ దానానికి అప్పుడే పుట్టిన శిశువు నుండి 90 ఎళ్ళ వయస్సు వారు కూడా అవయవ దానం చేయవచ్చని, కావున సమాజంలో అవయవ దానం పై ఉన్న అపోహలను తొలగిస్తూ.. ప్రతీ ఒక్కరూ ఈ అవయవ దానం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని, కిమ్స్ శిఖర హాస్పిటల్ లో అవయవ మార్పిడి శస్త్రచికిత్స లు అందుబాటులో ఉన్నాయని, అవయవదానం చేయదలచిన వారు జీవన్ ధాన్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్యుల బృందం తెలియజేశారు, అంతేకాకుండా ప్రభుత్వం జీవన్‌దాన్ పోర్టల్ ద్వారా అవయవ కేటాయింపులు, నిరీక్షణ జాబితాలను నిర్వహించడం, ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ చిట్టెం లక్ష్మణ్ రావు, డాక్టర్ విష్ణు ప్రసాద్, డాక్టర్ ప్రతాప్ మౌళి, డాక్టర్ శరత్ చంద్ర పాల్గొని ప్రసంగించారు,

# నెల్లూరు వెళ్ళిన బిజెపి శ్రేణులు



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నెల్లూరు పర్యటనలో పాల్గొనుటకు కందుకూరు నియోజకవర్గం నుంచి భాజపా శ్రేణులు బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు వివిధ మండలాల అధ్యక్షులు యిన్నమూరి ప్రమీల సుధాకర్ డేవిడ్ కర్ణ ఏడుకొండలు కృష్ణారెడ్డి యలమందయ్య రాఘవులు భూషయ్య హరిబాబు తెట్టు బాషా వైకుంఠం మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంబరం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసిన చల్లగుల్ల శోభనాద్రి చౌదరి

**నమస్తే హైదరాబాద్ :** : రైతు సంబరం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేసిన చల్లగుల్ల శోభనాద్రి చౌదరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని మోడీ రైతులకు భరోసానిస్తూ, అన్నము పెట్టే రైతన్నని ఆధుకోవాలనే సంకల్పముతొ ప్రతి రైతుకు రైతు భరోసా పధకం ద్వారా ప్రతి రైతుకు 20,000 రూపాయలును ఉచితంగా ఇస్తూన్నందుకు,మొదటి విడుతగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏడువేలరూపాయలు అందించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, కైకలూరు నియోజక వర్గ ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ పిలుపుతో రైతు సంబరం సభకి నియోజక వర్గం లోని అన్ని గ్రామాలనుండి స్వచ్ఛందంగా ట్రాక్టర్లుతో ర్యాలీ నిర్వహించి,కైకలూరు మార్కెట్ యర్డ్ లో సభలో ఎన్.డి.ఏ. నాయకులు,రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని,ఎమ్మెల్యే కామినేని నాలుగు మండలాల ఎన్.డీ.ఏ.కూటమి నాయకులతో కలసి ప్రధాని మోడీకి,సీఎం చంద్రబాబు నాయుడు కి,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పాలాభిషేకం నిర్వహించి అందరికీ మంచి చేసి ప్రతిఒక్కరికి అండగా నిలబడి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడానికి యేనలేని కృషిని చేస్తున్నారన్నారు అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు,తెలుగుదేశం పార్టీ ముదినేపల్లి మండల యూవ నాయకుడైన ఆదిత్య చౌదరి ఆధ్వర్యంలో ముదినేపల్లి అన్ని గ్రామాలనుండి రైతులు,ఎన్.డీ.ఏ.నాయకులు, తెలుగుదేశం పార్టీ బొంగు రవి,కోడూరు శేషుబాబు,గుడివాడవేణు,వైస్ డీ.సీ.చైర్మెన్ పేర్నిడు పెదబాబు,వల్లభనేని శివాజీ,శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు,బత్తుల రవి,జోగి రామకృష్ణ, తెలుగుదేశం కుటుంబ సభ్యులు, బి.జే.పి.పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహా

# ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు! పిఎసిఎస్ చైర్మన్లు



**నమస్తే హైదరాబాద్ :** ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను నియమించింది.. ఒక్కో పిఎసిఎస్ కు ఒక చైర్మన్, మరో ఇద్దరిని డైరెక్టర్లుగా నియమించింది. గుడ్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ఎంపికైన దామా వెంకటేశ్వర్లు, పోకూరు పిఎసిఎస్ చైర్మన్ ఘట్టమనేని లక్ష్మీనరసింహం మరియు దారకానిపాడు పిఎసిఎస్ చైర్మన్ గా నరాల మాలకొండరెడ్డి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలనుతెలిపారు.

తమపై నమ్మకంతో తమను సొసైటీ చైర్మన్లుగా నియమించేందుకు సహకరించిన ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు చేయడంతో పాటు పి ఎస్ సి ఎస్ లను అభివృద్ధి పథంలో నడిపించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, రావూరి వేణు, పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవయ్య, రావూరి వేణు, చెన్నారెడ్డి మహేష్, మేకల మాల్యాద్రి, అత్తంటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధనంలో పెదకూరపాడు నియోజకవర్గం

**నమస్తే హైదరాబాద్ :** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పెదకూరపాడు నియోజకవర్గం దిగ్బంధనంలో చిక్కుకుంది నియోజకవర్గం లోని వాగులు వంకలు అన్ని పొంగి రాకపోకలకు ఇబ్బందులు కలగజేయటమే కాక రైతుల పంట పొలాలను పత్తి పంటలను పూర్తిగా నిటీమయంతో నాశనం చేశాయి రైతులు ఇంకా వర్షం ఉందనే మాటకి రైతులు విలవిల లాడిపోతున్నారు మద్దూరు వాగు, ఎద్దు వాగు, కొండవీటి వాగు పూర్తి విశ్వరూపంతో ఇరుచుకుపడుతున్నాయి ప్రయాణికులు రాకపోకలు కొనసాగించరాదని అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నారు మొన్నటిదాకా వర్షాలు ఇవ్వని పూజలు చేసిన రైతులు ఈ పరిస్థితితో కన్నీటి పర్యవంతమవుతున్నారు ప్రభుత్వం పంట నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు

# వర్షాలతో జాగ్రత్త ఎమ్మార్వో ధనలక్ష్మి

## జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు





**నమస్తే హైదరాబాద్ :** రాబోయే రెండు మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు నేపథ్యంలో పెదకూరపాడు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చెయ్యవద్దని పెదకూరపాడు మండల తహసిల్దార్ ధనలక్ష్మి బుధవారం అన్నారు ఈ సందర్భంగా ఆర్డిఓ రమాకాంత్ రెడ్డితో కలిసి ఎమ్మార్వో పెదకూరపాడు మండలంలోని కంభంపాడు, జలాలపురం, పెదకూరపాడు, పాటిబండ్ల ఇంకా అనేక గ్రామాల ను పొంగుతున్న వాగులు వంకలను పరిశీలించారు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను కల్పించాలని కిందిస్థాయి అధికారులు కు ఆదేశాలు జారీ చేశారు ప్రతి ఒక్క గ్రామానికి టీంలు వైజ్ గా రెవిన్యూ సిబ్బందిని నియమించారు ఎప్పటికప్పుడు పరిస్థితులను ఉన్నతాధికారులకు తెలియజేయాలని సిబ్బందికి తెలిపారు తానే స్వయంగా రెడ్ జోన్ ప్రాంతాలకు వెళ్లి పరిశీలిస్తున్నారు ఆమె వెంట విఆర్ఓ జార్జ్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఎల్లాపురం గ్రామంలో జన సురక్ష ప్రోగ్రాం

## గ్రామ ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్ బి ఐ మేనేజర్ రమేష్




**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పరిధిలోని ఎల్లాపురం గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం జన సురక్ష ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు దిర్శించర్ల ఎస్ బి ఐ మేనేజర్ రమేష్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతాలు తీసుకోవాలని, అదే విధంగా ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ఏదైనా ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద భీమా తో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా మంచిగా ఉ ండొచ్చని అన్నారు. అంతే కాకుండా ఆడ పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కొరకు కనీసం నెలకు 1000 రూపాయలు కట్టినట్లయితే ఆయా డబ్బు తన పై చదువులకు, వివాహ ఖర్చులకు సైతం ఉ పయోగపడుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కొప్పు రవిచంద్ర, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ చిలుముల అశోక్ పల్లి శ్రావణ్ కుమార్ వి ఓ ఎ సరస్వతి, ఫీల్డ్ అసిస్టెంట్స్ లక్ష్మయ్య... పెరుమాళ్ళసతీష్, చింతల చెరువు సతీష్, గ్రామ మహిళలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

## ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం



**నమస్తే హైదరాబాద్ :** కోదాడ కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్ ఇండియా పద్మశ్రీ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతి ని పురస్కరించుకొని గ్రంథాలయం విభాగం ఆధ్వర్యం లో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదస రాణి, అధ్యాపక బృందం నివాళుల ర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ హదస రాణి మాట్లాడుతూ భారతదేశంలో గ్రంథాలయ ఉద్యమా నికి మూల పురుషుడు ఎస్ ఆర్ రంగనాథన్ అన్నారు. భారతదేశంలో స్వాతంత్రో ద్యమ సమయంలో గ్రంథాలయ ఉద్యమం స్వాతంత్ర ప్రేరణలో ముఖ్య భూమిక పోషించింద న్నారు. విద్యార్థులు కళాశాల గ్రంథాలయం లోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాల న్నారు. సాంకేతిక ప్రగతి తో అందిస్తు న్న డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సైతం విద్యార్థులు సెల్ ఫోన్ల ద్వారా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, కళాశాల గ్రంథాల య అధికారి మాతంగి యాకో బు, అధ్యాపకులు నిర్మలా కుమారి, ఎస్.ఎం. రఫీ, పల్లపాటి సైదులు, ఫ్రాన్సిస్, సుమలత, సైదమ్మ, అధ్యాప కేతర సిబ్బంది వేణుగోపాల్, ఇస్మాయిల్, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# ఏ.కే.యూ ప్రాంగణంలో విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు

## స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ భారతీదేవి ఆధ్వర్యంలో నిర్వహణ




**నమస్తే హైదరాబాద్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15 న పురస్కరించుకొని బుధవారం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించారు. ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరుల ఆదేశానుసారం ఏ.కే.యూ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఏ. భారతీ దేవి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జరిగిన స్వాతంత్రోద్యమ చరిత్ర, జాతీయ ఉద్యమం తదితర అంశాలపై జరిగిన ముగ్గుల పోటీలను ఏ.కే.యూ. కళాశాల పిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి లాంచనంగా ప్రారంభించారు.అనంతరం పాటల పోటీలు,వక్తృత్వ పోటీలను నిర్వహించగా న్యాయ నిర్ణేతలుగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి, ఏ.సి.ఈ. డాక్టర్ భారతీ దేవి, ఎడ్యుకేషన్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ అమృతవల్లి దేవి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరులు వ్యవహరించగా, ఈ పోటీలలో ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఆక్వా కల్చర్,ఎం.బి.ఏ, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ఆగస్టు15వ తేదీన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం లోని సమావేశపు హాలులో జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి తదితరుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించనున్నారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో బుధవారం జరిగిన పోటీలను ఆక్వా కల్చర్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, కంప్యూటర్స్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్, హిస్టరీ, ఎకనామిక్స్, ఎడుకేషన్, వ్యాయమ విద్య తదితర విభాగాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.

# ప్రభుత్వ కార్పొరేషన్ చైర్మన్ నామినేటెడ్ పదవులు భర్తీ పెద్దవడుగూరు


**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్ పదవులను ప్రకటించడం జరిగింది. 31 నామినేటర్ పదవులను భర్తీ చేశారు. అందులో అనంతపురం జిల్లా కి పెద్ద పీట వేయడం జరిగింది. అందులో భాగంగా తాడపత్రి నియోజకవర్గ పెద్దవడుగూరు మండలానికి చెందిన టిడిపి నాయకుడు ఆంధ్రప్రదేశ్ ఆరెకటిక/కటిక/ఆరే సూర్యవంశం సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం హరికృష్ణరావు హనుమంతకరి నీ నామినేటెడ్ పదవికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకుడు నారా లోకేష్ తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత రెడ్డి తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తదితర టిడిపి నాయకులకు సహచర్లకు ఈ పదవి నాకు ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. తనకు కేటాయించిన పదవికి న్యాయం చేసేలా పనిచేస్తానని తన సంఘంలో ఎవరికైనా సమస్యలుంటే నేరుగా తెలియజేయవచ్చునని తెలిపారు.

# సినిమా



## నాకేం చేయాలో తెలియడం లేదు.. వెక్కి వెక్కి ఏడ్చిన సదా..

దక్షిణాది సినీప్రియులకు హీరోయిన్ సదా సుపరిచితమే. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో అనేక చిత్రాల్లో నటించింది. జయం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఫస్ట్ మూవీతోనే భారీ విజయాన్ని అందుకుంది. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస అవకాశాలు క్యూ కట్టాయి. తక్కువ సమయంలోనే సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ గా గుర్తింపు సంపాదించుకుంది. ఇదిలా ఉంటే.. కొన్నాళ్లుగా సదా సినిమాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఇన్నాళ్లు అందం, అభినయంతో కట్టిపడేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ గా మారింది. తాజాగా తన ఇన్ స్టాలో ఏడుస్తూ ఓ వీడియో రివీల్ చేసింది. తనకు ఏం చేయాలో అర్థం కావడంలేదని.. ఆలోచిస్తుంటే తన మనసు ముక్కలు అవుతుందని చెప్పుకొచ్చింది.అసలు విషయానికి వస్తే.. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో అన్ని కుక్కలను 8 వారాల్లోగా షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు సోమవారం (ఆగస్ట్ 11) ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఎవరైనా దీన్ని అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. అయితే న్యాయస్థానం తీర్పుపై సినీతారలు సోషల్ మీడియా వేదికగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే హీరోయిన్ సదా మాట్లాడుతూ.. "ఒక్క రేబిస్ కేసు కోసం దాదాపు 3 లక్షల కుక్కల్ని సిటీనుంచి తరలిస్తారు. లేదా చంపేస్తారు. 8 వారాల్లో శునకాల కోసం ప్రభుత్వం షెల్టర్స్ ఎక్కడ ? ఎలా సిద్ధం చేయగలదు ? ఇది జరగని పని. వాటికి ఆశ్రయం కల్పించడం కుదరదు. కాబట్టి వాటన్నింటిని చంపేస్తారు. మున్సిపల్ ఆఫీస్, గవర్నమెంట్.. వాటికి వ్యాక్సిన్ వేయకుండా ఏం చేసింది. ? ఏబీసీ ప్రోగ్రామ్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు." అని అన్నారు."కొన్ని ఎన్జీవోలు తమ పరిధిలో ఉన్న కుక్కలు , పిల్లుల సంఖ్య పెరగకుండా తమ శక్తిమేర ప్రయత్నిస్తున్నారు. వాటికి ఆరోగ్యం బాగోలేదంటే మేము డబ్బులు ఇచ్చి చికిత్స అందిస్తున్నారు. కానీ వాటి కోసం ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. వీధుల్లో శునకాల కోసం ఆలోచిస్తేనే మనసు ముక్కలవుతుంది. నాకేం చేయాలో అర్థం కావడం లేదు. ఎక్కడ ఎలా నిరసన చేయాలి అనేది తెలియడం లేదు. కానీ ఈ తీర్పు మాత్రం నన్ను లోలోపలే చంపేస్తోంది. వాటిని చంపడం కరెక్ట్ కాదు. దయచేసి ఆ తీర్పు వెనక్కు తీసుకోండి" అంటూ వెక్కి వెక్కి ఏడ్చేసింది. ఇప్పటికే పలువురు సెలబ్రెటీస్ ఈ తీర్పును వ్యతిరేకిస్తున్నారు.



## షాంపైన్.. వైన్.. రెండింటి మధ్య తేడా తెలుసా?

ఆల్కహాల్ ఆరోగ్యానికి హానికరమన్న సంగతి తెలిసిందే. దీనిని ఏ రూపంలో తీసుకున్న ప్రమాదమే. అది షాంపైన్ అయినా, వైన్ అయినా..! కానీ చాలా మంది ఈ రెండింటిని ఒకటే అని పొరబడుతుంటారు. నిజానికి వీటి మధ్య చాలా తేడా ఉంది. చాలా మంది రెండు రకాలు ఒకటే అని అనుకుంటారు. కానీ ఒక తేడా ఉంది. వైన్ నిపుణుల అభిప్రాయం ప్రకారం షాంపైన్ ఒక రకమైన వైన్. కానీ ప్రతి షాంపైన్ వైన్ కాదు. రెండింటి మధ్య తేడా ఉంది. స్పార్క్లింగ్ వైన్, షాంపైన్ మధ్య దాని తయారు చేసే ప్రదేశాన్ని బట్టి ఉంటుంది. ఫ్రాన్స్‌లోని షాంపైన్ నగరంలో దీనిని తయారు చేస్తే, దానిని షాంపైన్ అంటారు. మీరు షాంపైన్ కొనుగోలు చేస్తే దాని లేబుల్‌పై అది ఫ్రాన్స్ నగరంలో తయారు చేసినట్లు ఉంటుంది. అయితే ఇతర ప్రదేశాలలో తయారైన వైన్‌ను షాంపైన్ అని పిలవకూడదు. వీటిని స్పార్క్లింగ్ వైన్ అని అంటారు.

వైన్, షాంపైన్ రెండింటి తయారీకి ద్రాక్ష ఉపయోగిస్తారు. కానీ ఒక తేడా ఉంది. ఫ్రాన్స్‌లోని షాంపైన్‌లో పండించే ద్రాక్షను షాంపైన్ కోసం ఉపయోగిస్తారు. ముఖ్యంగా దీని తయారీకి చార్డోన్నే, పినోట్ నోయిర్ అనే ద్రాక్ష రకాలను మాత్రమే వినియోగిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ రకమైన ద్రాక్షనైనా వైన్ తయారీకి ఉపయోగిస్తారు. ఈ ద్రాక్షను ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లో వైన్ తయారీకి ఉపయోగిస్తారు. కానీ షాంపైన్ నగరంలో తయారు చేసే వైన్‌కు ఆ వెసులుబాటు లేదు. అంతేకాదు వైన్, షాంపైన్ తయారు చేసే పద్ధతి కూడా భిన్నంగా ఉంటుంది.


షాంపైన్ తయారు చేయడానికి ద్రాక్షను ఒక పెద్ద ట్యాంక్‌లో ఉంచి కిణ్వ ప్రక్రియకు గురి చేస్తారు. ఈ ప్రక్రియను సీసాలో పునరావృతం చేస్తారు. దీనిని 15 నెలలు అలాగే నిల్వ ఉంచుతారు. తరువాత కొన్ని పదార్ధాలను అందులో కలుపుతారు. ఆ తర్వాత మరికొన్ని నెలలు నిల్వ చేసిన తర్వాత దానిని అమ్ముతారు. వైన్‌ను నిల్వ చేసి మూడుసార్లు చల్లబరుస్తారు. తరువాత ఈస్ట్, చక్కెర అందులో కలుపుతారు. షాంపైన్‌తో పోలిస్తే, వైన్ తీపిగా, ఫ్రూటీగా ఉంటుంది. డ్రై వైన్ తాగే వ్యక్తులు షాంపైన్‌ను ఇష్టపడతారు. కానీ ద్రాక్షతో తయారు చేసినప్పటికీ ఏ రూపంలోనైనా ఆల్కహాల్ శరీరానికి హానికరమేనన్న విషయం గుర్తుపెట్టుకోవాలి.



## ఆలూ చిప్స్ ఇష్టమని రోజూ లాగిస్తున్నారా?

నూనెలో వేయించిన ఆలూ చిప్స్, చైనీస్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు ఇష్టపడని వారుండరు. ఇవి రుచికి భలేగా ఉంటాయి. సినిమాలు, వెబ్ సిరీస్ చూసేటప్పుడు లేదంటే ఆఫీసులో పనిచేసేటప్పుడు కొందరు స్నాక్‌గా వీటిని తింటుంటారు. కానీ ప్రతిరోజూ ఆలూ చిప్స్ తినడం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా? ఆలూ చిప్స్ తినడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయి? అలాగే, నెలలో ఎన్నిసార్లు ఆలూ చిప్స్ తినవచ్చు? వంటి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

ప్రతిరోజూ ఆలూ చిప్స్ తినడం వల్ల అది శరీరానికి 'స్లో పాయిజన్' లాగా పనిచేస్తుంది. కాబట్టి మీరు ప్రతిరోజూ ఆలూ చిప్స తినే అలవాటు ఉంటే ఇప్పుడే ఆపండం మంచిది. ఎందుకంటే ఇది మీ ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. ఆలూ చిప్స్‌లో ఉప్పు, అదనపు కొవ్వులు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య సమస్యలను ఆహ్వానిస్తాయి. ఆలూ చిప్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. నాణ్యమైన కొవ్వులు తక్కువగా ఉంటాయి. ఈ ఆహారాలు సులభంగా జీర్ణం కావు. దీనివల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. ఫలితంగా బరువు పెరుగుతుంది. ఇది బరువును కూడా పెంచుతుంది.



ఆలూ చిప్స్ వేయించడానికి ఉపయోగించే నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి గుండెకు చాలా హానికరం. ఈ కొవ్వులు రక్త నాళాలలో అడ్డంకులను కలిగిస్తాయి. ఇది గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది భవిష్యత్తులో గుండె జబ్బుల అవకాశాలను పెంచుతుంది. ఆలూ చిప్స్‌లో అధిక ఉప్పు శాతం వల్ల రక్తపోటును పెంచుతుంది. ఇది గుండె, మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది అవయవాల పనితీరును కూడా ప్రభావితం చేస్తుంది. ఆలూ చిప్స్‌లో ఎటువంటి పోషకాలు ఉండవు. ఇవి రుచిగా ఉన్నప్పటికీ ఇందులో కేలరీలు, ఉప్పు, కొవ్వులు మాత్రమే ఉంటాయి. కాబట్టి, శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, ఫైబర్ లభించదు.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆలూ చిప్స్ ప్రాసెస్ చేయబడిన ఆహారం కాబట్టి, వాటిని అరుదుగా మాత్రమే తినాలి. నెలలో ఎన్నిసార్లు ఆలూ చిప్స్ తినాలో నిర్దిష్ట సంఖ్య లేదు. కానీ ప్రతిరోజూ ఆలూ చిప్స్ తినడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. మీరు ఆలూ చిప్స్ తినాలనుకుంటే, నెలకు ఒకటి లేదా రెండుసార్లు తినడం మంచిది. కానీ వాటిని తినేటప్పుడు వీలైనంత తక్కువ పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. మొత్తం ప్యాకెట్‌ను ఒకేసారి తినడానికి బదులుగా, తక్కువ మొత్తంలో తినడం వల్ల ఆరోగ్యానికి పెద్దగా హాని జరగదు. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆలూ చిప్స్ బదులుగా ఇతర ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం అవసరం. అంటే యాపిల్, అరటిపండ్లు, నారింజ, బాదం, వాల్‌నట్స్, శనగలు, వేయించిన మఖానా తినవచ్చు. ఈ ఆహారాలు రుచిగా ఉండటం మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా మంచివి. వీటిని తింటే త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలి.




## ఇంగ్లండ్‌కు సుస్సు పోయించాడు..

ఇంగ్లాండ్‌లో టీమిండియాను అద్భుతమైన విజయానికి నడిపించిన అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత అప్పగించారు. కొత్త జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఈ జట్టులో చాలా మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు తరపున టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ జట్టులో చోటు సంపాదించాడు. ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లాండ్‌లో జట్టు చాలా బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ 18 ఏళ్ల ఆటగాడిని ఆస్ట్రేలియా పర్యటనకు కూడా కెప్టెన్‌గా నియమించారు. ఇప్పుడు ఆయుష్‌కు మరో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు.

బుచ్చి బాబు టోర్నమెంట్‌కు కెప్టెన్‌గా..

వచ్చే నెలలో ప్రారంభమయ్యే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అండర్-19 జట్టు కెప్టెన్, ఓపెనర్ ఆయుష్ మాత్రే ముంబై జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. భారత జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ 17 మంది సభ్యుల ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు. దీంతో పాటు, అతని సోదరుడు ముషీర్ ఖాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు.

ముంబై తరపున 8 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సువేద్ పార్కర్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. బుచ్చి బాబు టోర్నమెంట్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు చెన్నైలో జరుగుతుంది. ఆగస్టు 18న తమిళనాడు డిస్ట్రిక్ట్స్ ఎలెవన్‌తో ఆడటం ద్వారా ముంబై తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.

దేశీయంగా ఆయుష్ పనితీరు..

ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు చేసిన ఆయుష్ మాత్రే ఇప్పటివరకు 9 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అతను 16 ఇన్నింగ్స్‌లలో 31.50 సగటుతో 504 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. దీంతో పాటు, టీమ్ ఇండియాలో తిరిగి అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తున్న సర్ఫరాజ్ ఖాన్ 17 కిలోల బరువు తగ్గాడు. ఈ టోర్నమెంట్‌లో అతను బాగా రాణిస్తాడని భావిస్తున్నారు. దులీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో సర్ఫరాజ్‌ను చేర్చగా, ముషీర్ ఖాన్‌ను ఈ జట్టులో రిజర్వ్ ప్లేయర్‌గా చేర్చారు.

ముంబై జట్టులో 17 మంది సభ్యులు..

ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), సువేద్ పార్కర్ (వైస్ కెప్టెన్), సర్ఫరాజ్ ఖాన్, ముషీర్ ఖాన్, దివ్యాంష్ సక్సేనా, ప్రగ్నేష్ కాన్పిల్లెవార్, హర్ష్ అఘవ్, సాయిరాజ్ పాటిల్, ఆకాష్ పార్కర్, ఆకాష్ ఆనంద్ (వికెట్ కీపర్), హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్), శ్రేయాస్ సింగ్ దిగ్రాస్ గురవ్, శ్రేయాస్ డిచ్‌హుల్కర్, సిల్వెస్టర్ డిసౌజా, ఇర్ఫాన్ ఉమైర్.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..